


SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 23 నవంబర్ 2023




# ఏపీలో రౌడీలు రాజ్యాలేలుతున్నారు...
# వారిని తట్టుకొని నిలబడటానికి తెలంగాణ నుంచే స్ఫూర్తి

★ ఏ మార్పు కోసం బిడ్డలు బలిదానాలు చేశారో వాటిని సాధించి తీరుతాం
★ ఆంధ్రాలో పర్యటించినట్లే తెలంగాణలో పర్యటిస్తా
★ దళితుడ్ని సీఎంగా చూడలేకపోయాం.. బీసీనైనా ముఖ్యమంత్రిగా చూద్దాం
★ భారీ మెజార్టీతో బీజేపీ, జనసేన అభ్యర్థులను గెలిపించండి
★ హనుమకొండ సభలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్




శతఘ్ని న్యూస్: "ఆంధ్రలో రౌడీలు రాజ్యాలేలుతున్నారు. రౌడీలను, గూండాలను, ఫ్యాక్షనిస్టులను ఎదుర్కొని నిలబడి ఉన్నానంటే దానికి ముఖ్య కారణం తెలంగాణ ఇచ్చిన స్ఫూర్తి. ధన బలం లేకపోయినా గుండె ధైర్యం, ఆశయ బలం ఉంటే ఏదైనా సాధించవచ్చునని ఈ నేల నేర్పింది. 1200 మంది ఆత్మ బలిదానాలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం అవినీతి, కమీషన్ల తెలంగాణగా మారిపోవడం చూసి బాధ కలిగింది"ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అన్నారు. ఆంధ్ర నాకు జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మ ఇచ్చిందని, ఇక్కడి యువత బంగారు భవిష్యత్తు కోసం నా వంతు కృషి, పోరాటం చేస్తానని చెప్పారు. ఆంధ్రాలో ఎలా తిరుగుతున్నానో ... వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో అలాగే తిరుగుతానని తెలిపారు. ఏ మార్పు కోరుతూ తెలంగాణ బిడ్డలు ఆత్మబలిదానాలు చేశారో... అది సాధించి తీరుతామన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ, జనసేన నాయకుల విజయాన్ని కాంక్షిస్తూ హనుమకొండలో నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్నారు. వరంగల్ పశ్చిమ, తూర్పు నియోజకవర్గాల నుంచి శ్రీమతి రావు పద్మ, శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పాల్గొన్నారు. ఈ వేదిక నుంచి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు ఎదురైనా దశాబ్ద కాలంగా జనసేన పార్టీని స్థిరంగా ముందుకు నడుపుతున్నామంటే దానికి కారణం తెలంగాణ నేల నేర్పిన పోరాట స్ఫూర్తి. ఈ వరంగల్ నేల ఎంత గొప్పదంటే "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అని నినదించిన ప్రజా కవి కాళోజీ, "నా తెలంగాణ.. కోటి రత్నాల వీణ" అని రాసిన దాశరధి వంటి మహానుభావులకు జన్మనిచ్చిన నేల. గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ నరేంద్రమోడీ గారిని ప్రధానమంత్రిగా చూడాలని ఆకాంక్షించి 2014లో ఈ నేల నుంచే మద్దతు తెలిపాను. ఆయన ప్రధాన మంత్రి అయ్యారు.

## * అమరుల త్యాగాల గౌరవార్థమే గళం విప్పలేదు

తెలంగాణ రాష్ట్రం సాధించి దశాబ్ద కాలం అవుతోంది. మొన్న జరిగిన ప్రధానమంత్రి మోడీ గారి మీటింగ్ లో తెలంగాణ ప్రభుత్వాన్ని ఎందుకు విమర్శించలేదని చాలా మంది అడిగారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 4 కోట్ల మంది ప్రజలు కొట్లాడారు. సకల జనుల సమ్మె జరిగింది. 1200 మంది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలి దానాలు చేశారు. వారందరి గౌరవార్థం, తెలంగాణలో పుట్టిన పార్టీలే అధికారంలో ఉండాలని కోరుకొని దశాబ్ద కాలంపాటు గళం విప్పలేదు. అవినీతి రహిత తెలంగాణ, అందరినీ సమానంగా చూసే తెలంగాణ కావాలని మనం కోరుకుంటే... అది ఏ స్థాయిలో సాధ్యమయ్యిందో మనందరికి తెలుసు. తెలంగాణ ప్రజలు కోరుకున్నప్పుడు ఇక్కడ పోటీ చేస్తామని చెప్పాను.. మన నాయకులు కోరుకున్నారు అందుకే ఈ ఎన్నికల్లో పోటీకి నిలబడ్డాం.

## * ఎంత ధైర్యం ఉంటే కమీషన్ల గురించి పబ్లిక్ గా మాట్లాడతారు

అవినీతి రహిత రాష్ట్రంగా తెలంగాణ ఉండాలని అందరం కోరుకున్నాం. కానీ కమీషన్ల తెలంగాణగా రాష్ట్రంగా మారిపోవడం చూసి బాధ కలిగింది. ఈ మధ్య అధికార పార్టీ నాయకుడు ఒకరు ప్రతిపక్ష పార్టీలో జాయిన్ అయ్యారు. ప్రాజెక్టులలో కమీషన్లు ఎలా తీసుకుంటారో పబ్లిక్ గా టీవీల్లో మాట్లాడుతున్నారు. ఇది అవినీతి అలవాటు అయిన ఆంధ్రలో అయితే అంతగా ఆలోచించేవాడిని కాదు. 1200 మంది బలి దానాలతో ఏర్పాటైన తెలంగాణలో జరగడం మనసుకు బాధనిపించింది. అమరుల త్యాగాలతో వచ్చిన రాష్ట్రం ఇలా అవినీతి పాలవుతుందని కలలో కూడా అనుకోలేదు. 8 శాతం, 6 శాతం అని భయం లేకుండా మాట్లాడుతున్నారు. ఇందుకోసమేనా తెలంగాణ సాధించుకుంది. యువతలో నిజంగా పోరాట స్ఫూర్తి ఉంటే వాళ్లు అంత ధైర్యంగా మాట్లాడే వారు కాదు.

## * మా ఆశయం శ్రీ మోడీతో సాధ్యమవుతుందని నమ్ముతున్నాం

రాష్ట్రంలో 50 శాతానికి పైగా బీసీలు ఉన్నారు. రాజ్యాధికారంలో వారికి ముఖ్య పాత్ర ఉండాలి అని 2009లో ప్రజా యుద్ధ నౌక గద్దరన్న చెప్పారు. దానిలో భాగంగానే సామాజిక తెలంగాణ కావాలి, బీసీలకు న్యాయం జరగాలని ప్రయాణం మొదలు పెట్టాం. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా దానికి కట్టుబడే ముందుకు వెళ్లాం. గద్దరన్న పాట ఆగిపోయినా నేను ఆగిపోను. ఆయన స్ఫూర్తితో ప్రజల తరపున గళమెత్తుతూ ఉంటాను. మోడీ గారంటే నాకు అపారమైన గౌరవం. ఉగ్రవాదాన్ని అణచి వేసిన నాయకుడు. మోడీ గారు ప్రధాని కాక ముందు మన ఆర్థిక వ్యవస్థ 10వ స్థానంలో ఉండేది. ఆయన ప్రధాని అయ్యాక ప్రపంచంలోనే 5వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కువ మంది బీసీలే ముఖ్యమంత్రులు అయ్యారు. తెలంగాణలో కూడా బీసీనే ముఖ్యమంత్రి చేస్తామని బీజేపీ అధిష్టానం, ప్రధానమంత్రి గారు మాట ఇచ్చారు. మేము ఏ ఆశయంతో ఇన్నాళ్లు ముందుకు నడుస్తున్నామో ఆ ఆశయం ఇలా నెరవేరుతుండటం చూసి ఆనందం కలిగింది. అందుకే తెలంగాణలో బీజేపీతో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పారు. అది చూడలేకపోయాం. బీసీల నుంచి వచ్చిన నాయకుడిని అయినా ముఖ్యమంత్రిగా చూద్దాం. బీసీలకు రాజ్యాధికారం కావాలి, బీసీల నుండి ముఖ్యమంత్రి కావాలి అని బలంగా కోరుకుంటున్నాను. బీజేపీతో కలిసి బలంగా తెలంగాణలో నిలబడతాం. తెలంగాణలో జనసేన ఎప్పటికీ ఉంటుంది అని మాటిస్తున్నాను.



## * భారీ మెజార్టీతో గెలిపించండి

దశాబ్ద కాలంగా తిరుగుతున్నా ఆంధ్ర ప్రదేశ్ లోనే అధికారం కోసం అర్రులు చాచలేదు. తెలంగాణలో అధికారం కోసం చూడటం లేదు. మార్పు కోసం వస్తున్నాను. బీసీని ముఖ్యమంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తున్న వారిలో నేనూ ఒకడిని. ఏ మార్పు కోసం అయితే 1200 మంది ఆత్మ బలిదానాలు చేశారో ఆ మార్పు సాధించి తీరుతాం. ఆంధ్రలో ఏ విధంగా అయితే తిరుగుతున్నానో వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా తిరుగుతాను. యువత బంగారు భవిష్యత్తు కోసం నా వంతు కృషి చేస్తాను. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి శ్రీమతి రావు పద్మ గారు, వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు బీజేపీ తరపున పోటీ చేస్తున్నారు. కమలం గుర్తుకు ఓటు వేసి వారిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. సమయాభావం వలన ఎక్కువ నియోజకవర్గాలు తిరగలేకపోతున్నాను. ఎక్కడైతే బీజేపి అభ్యర్థులు ఉన్నారో అక్కడ జనసేన శ్రేణులు, జనసేన పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట బీజేపీ శ్రేణులు మద్దతుగా నిలబడాలని పిలుపునిస్తున్నాన"ని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీ ప్రేమేందర్ రెడ్డి, శ్రీ మురళీధర్ గౌడ్, శ్రీ ధర్మరావు, శ్రీ వన్నాల శ్రీరాములు, జనసేన నాయకులు శ్రీ ఎర్రబెల్లి వినీల్ రావు, శ్రీ రాధారం రాజలింగం, ఇరుపార్టీల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం

గురువారం, 23 నవంబర్ 2023



## మూసాపేట్ డివిజన్లో ఎన్నికల ప్రచారంలో ముమ్మారెడ్డి

శతఘ్ని న్యూస్: తెలంగాణ, కూకట్పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్, మోతీ నగర్ హనుమాన్ మందిర్ నుండి బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాదయాత్రను ప్రారంభించడం జరిగింది. మూసాపేట్ డివిజన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాసు గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్తూ బిజెపి, జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. డి.ఎస్.పి కాలనీ, పాండురంగరావు నగర్, కబీర్ నగర్, పప్పు గూడ, అవంతి నగర్, స్నేహపురి కాలనీ, రామారావు నగర్ వరకు పాదయాత్ర కొనసాగించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, ఏ ఒక్కరితో మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే అవినీతి, భూకబ్జాల గురించి మాట్లాడుకుంటున్నారు. తప్పకుండా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బిజెపి, జనసేనతో మార్పు తధ్యమని మీ అందరిని చూస్తే అర్ధమవుతుంది. కనుక మీరందరూ మన ఎన్నికల గుర్తు అయినటువంటి గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి అఖండ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, ఎర్రస్వామి, కిషోర్, సద్గుణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, నాగేంద్ర, సూర్య, జనసేన నాయకులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై పోరాడుతా: దేవా గౌడ్



శతఘ్ని న్యూస్: తెలంగాణ, కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, ఇంద్రానగర్ కాలనీ, గ్రామస్తులు పాల్వంచ మండల అధ్యక్షుడు దేవా గౌడ్ కు చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ మరియమ్మ. రాజా, మడ్డి శాంతి, మడ్డి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు దేవా గౌడ్ మాట్లాడుతూ ఇంకా ప్రజల్లోకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్య మీద పోరాడుతానని మాట ఇచ్చారు. మన నియోజకవర్గంలో గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలని ఆకాంక్షిస్తూ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రచార కార్యక్రమ సభా ప్రాంగణ పనులను పరిశీలిస్తున్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: తెలంగాణ, జనసేన పార్టీ తెలంగాణ కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురువారం చేపట్టబోయే ప్రచార కార్యక్రమ సభా ప్రాంగణ పనులను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు కొత్తగూడెం నియోజకవర్గ సెంట్రల్ ఆఫీస్ అబ్జర్వర్ అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కె.కె మరియు కొత్తగూడెం జనసేన పార్టీ ఇంచార్జ్ వేముల కార్తీక్ పరిశీలించడం జరిగింది.



## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వి.వి.ఎస్ ప్రభాకర్ కాప్రా కాపు కులాల ఐక్యవేదిక మద్దతు

శతఘ్ని న్యూస్: తెలంగాణ, ఉప్పల్ నియోజకవర్గం కాప్రా కాపు భవనంలో జనసేన పార్టీ బలపరిచిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.వి.వి.ఎస్ ప్రభాకర్ కి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు కొల్లు నరేష్ నాయుడు సహకారంతో కాప్రా కాపు కులాల ఐక్యవేదిక ద్వారా మద్దతు తెలియజేసే కార్యక్రమంలో కాపు నాయకులు డి.ఎల్ ప్రసాద్, ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ దాసరి ప్రసాద్, కాబోయే ప్రెసిడెంట్ జివిఎన్ రావు, ఉంగరాల నాయుడు, రాంబాబు, పులి సత్యనారాయణ, కాపు కుటుంబ సభ్యులు మరియు జనసేన పార్టీ నాయకులు కొల్లు నరేష్ నాయుడు, కె.శివ కార్తీక్, కె.శేషు, సూర్య, కుమార్, రామాంజనేయులు, సోము శ్రీనివాస్, రామ్మోహన్, రాంబాబు మరియు జనసైనికులు, వీరమహిళా విభాగం నుండి రత్న పిల్ల, వెంకటలక్ష్మి, నిహారిక, లలితా రాణి, లక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.









# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 23 నవంబర్ 2023

తెలంగాణ ఎన్నికల ప్రత్యేకం




















శతఘ్ని న్యూస్ వాట్సప్ నంబర్: +91 9440176789

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 23 నవంబర్ 2023




VOTE FOR GLASS
గాజు గ్లాసు గుర్తుకే మన ఓటు

# తెలంగాణ జనసేన 8 అభ్యర్థులు



జనసేన మరియు బీజేపీ బలపరిచిన
ఉమ్మడి అభ్యర్థులను మీ అమూల్యమైన ఓటును
"గాజు గ్లాసు గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించ ప్రార్థన

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు: జనసేన పార్టీ అభ్యర్థుల జాబితా

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఎనిమిది స్థానాల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఖరారు చేశారు.

| | | | |
|---|---|---|---|
| కూకట్ పల్లి : | : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ | ఖమ్మం | : మిర్యాల రామకృష్ణ |
| తాండూరు | : నేమూరి శంకర్ గౌడ్ | కొత్తగూడెం | : లక్కినేని సురేందర్ రావు |
| కోదాడ | : మేకల సతీష్ రెడ్డి | వైరా (ఎస్టీ) | : డా. తేజావత్ సంపత్ నాయక్ |
| నాగర్ కర్నూలు | : వంగ లక్ష్మణ్ గౌడ్ | అశ్వారావుపేట (ఎస్టీ) | : ముయబోయిన ఉమాదేవి |

గాజు గ్లాసు గుర్తుకే మన ఓటు VOTE

పోలింగ్ తేదీ
## నవంబర్ 30 2023

జనసేన ఆస్ట్రేలియా

LAKSHMI PARVATHI Services Pty Ltd

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 23 నవంబర్ 2023

